# ప్రజా ప్రస్థానం



హాజీ ఎం. ఏ. గఫార్

# ప్రజా ప్రస్థానం

హాజీ ఎం. ఏ. గఫార్

మానవతావాది కవి
గఫార్

కవితిలక డా॥ తిరునగరి

లేత బొండుమల్లె పొదలాంటిది కవి హృదయం. అది గ్రీష్మ తాపానికి సొమ్మ సిల్లుతుంది. ఒక వేడి అనుభవం పొందుతుంది. ఆ తాపంలో నుంచే హృదయపుటంచున ఊహంచలాలలో ఓ కవిత మొగ్గ తొడుగుతుంది. దాన్ని చదివితే అగ్గి బొబ్బలా అనుభూతినందిస్తుంది. అన్నారు ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు. ఈ మాటలు అక్షరాలా కవి ఎం.ఏ. గఫార్‌కు వర్తిస్తే గఫార్ చాలా కాలం నుంచి కవిత్వం రాస్తున్నారు. పుస్తకాలు ప్రచురించారు. పత్రికలలో ఆయన కవితలు ప్రచురింపబడినై. సతత కవితా హృదయాన్ని పోషించుకుంటూ ప్రస్థావిస్తున్న గఫార్ సరికొత్త కవితా సంపుటి 'ప్రజాప్రస్థానం'తో ముందుకు వస్తున్నారు. ప్రపంచాన్ని చూచేవాడు ద్రష్ట. తాను చూచిన ప్రపంచాన్ని రసహృదయంతో అక్షకరించేవాడు స్రష్ట లోకాన్ని చూడని కవిత్వం లోకానికి చేరువ కాదు. అందుకే శ్రీశ్రీ సమాజాన్ని చూడలేని కవిత నిజం చూపదు అన్నారు. గఫార్ సమాజాన్ని చూచి స్పందించి రచించినది కొత్త కవితా సంపుటి.

"ఎందుకీ ఆరాటం
ఎవరి కోసం పోరాటం
అమెరికా సామ్రాజ్యవాదం
అంతులేని దాని అహంకారం"
అంటూ అగ్రరాజ్యమైన అమెరికా
సామ్రాజ్యవాదాన్ని, దాహాన్ని నిరసించిన కవి గఫార్
"హద్దులు లేవు
సరిహద్దులు లేవు
అంతులేని దాని పిపాస
ఆరేదెన్నడు?
అని ప్రశ్నించిన అభ్యుదయవాది
ఈనాడు దేశాన్ని, ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న
మతోన్మాదం
ప్రేమోన్మాదం
ఉగ్రవాదం
ప్రాంతీయవాదం
భాషోన్మాదం
రాజ్యోన్మాదం
తీవ్రవాదం

ఉన్మాదంతో ప్రపంచమే ఉక్కిరి బిక్కిరౌతున్న తీరును ఈ కవి ఎత్తి చూపిస్తూ
ఎవరాహిందు?
ఎవరా ముస్లిం?
వెయ్యిపడగలై
విచ్చుకున్నది
ఆరని మంటలు
రగులుతున్నవి అంటూ
మానవత్వం చాటుకుందాం
మానవుని రక్షించుకుందాం

మతమేదని అడగబోకు
మమత నా మతం
మానవత్వమే నా అభిమతం. ప్రకటించిన మానవతావాది గఫార్ కవి.
పల్లెలు మా నివాసములు అన్నాడు ప్రసిద్ధ కవి సిరిప్రెగడ భార్గవరావు
గఫార్ కవి పల్లెలో నివసిస్తున్న కవే కాదు పల్లెలోని రైతుల స్వేదం విలువ తెలిసిన వారు కాబట్టే

"రేయింబగళ్ళు కష్టించే
కష్టజీవికి వందనాలు
హలం పట్టి పొలం దున్నే
హాలికుడికి వందనాలు అనగలిగారు".

ప్రకృతి నేర్పిన పాఠం – సందేశాత్మక కవిత
"పాడి పశువు కమ్మని పాలిస్తే
పచ్చని చెట్టు ప్రాణవాయువునిచ్చే
కోకిల కమ్మని పాట నేర్పింది
కుక్క విశ్వాసం నేర్పింది.
పావురం శాంతం నేర్పింది"
చీమ కూడబెట్టడం నేర్పింది, వంటివి సూక్తిముక్తకాలు.

తెలుగోని బాస, తెలుగు వైభవాన్ని చాటే కవిత
పాడరా తెలుగోడా
తెలుగు గీతాలెన్నో
తెలుగుకున్న ఇంత

చిక్కని చక్కని మరే
బాసలేదని, అన్నారు.

ఆడపిల్లలపై ముఖ్యంగా విద్యార్థినులైన యువతులపై ఈ మధ్య వరుసగా జరగుతున్న అఘాయిత్యాలకు సంచలించి, ద్రవించి కవి రాసిన గూడు చెదిరింది – గుండె ఆగింది.
సహృదయములను కదిలించే కవిత.
అక్షరశిల్పిలో గురువంటే
"మానవత్వం మంట గలిసిన వేళ
తత్త్వ బోధనలు చేసి
మానవత్వం నేర్పి"
మంటలార్పిన మానవతావాది, అన్న దేశికుడు గఫార్
ఒక్క మాటలో చెప్పాలంటే మానవతావాద కవి గఫార్
ఇలా 28 కవితల సంపుటి ఈ ప్రజాప్రస్థానం.

మహాత్ముడు, పసిడిపలుకులు, తలపోటు, ఆత్మహత్యలు ఆపుదాం, ఆలోచింపచేసే కవితలు

'గురువంటే ఎవరో తెలుసి? వంటి ప్రసిద్ధ కవి వ్రాసిన పంక్తిని తీసుకున్నపుడు ఇది అనుకరణ అనుకునే అవకాశం ఉంటుంది. ఏమైనా అనుకరణ కవికి కూడదు. జాషువా మహాకవి అనుకరణంబునందు తెలుగయ్యలు మిక్కిలి దొడ్డవారు, అన్నారు వ్యంగ్యంగా అందుకే
గఫార్ మంచి కవి కాబట్టే ఈ సూచన
'అగమాట' శతక సంప్రదాయంలో చెప్పిన సూక్తులు బాగున్నై

కలిమి గలిగెనేని గర్వపడబోకు
లేమి కలిగెనేని లేశంబు క్రుంగకు
కలిమిలేములు కలకాలముండవు
అగచెప్పిన మాట అవనిలో చెల్లు, వంటివి ఇందుకు ఉదాహరణ
ప్రజా ప్రస్థానంలో కదిలే కదిలించే కవిత్వం ఉంది.
గఫార్ కవికి ఉజ్జ్వల భవిష్యత్తున ఆకాంక్షిస్తున్నాను.

ఒక అందమైన పోయెం అంటే
దానికి ఒక గుండె ఉండాలి
అది కన్నీళ్ళు కార్చాలి
క్రోధాగ్నులు పుక్కిలించాలి

పీడితులపక్షం అవలంబించి
మనిషి రుణం తీర్చుకోవాలి
బ్రతకడానికి ఒక బురుజై మనిషి
విజయ జెండా అయి ఎగరాలి
– శేషేంద్ర

అభినందనలతో,

భారత్ భాషా భూషణ్
కవితిలక డా॥ తిరునగరి
6–17/5, డి.నగర్,
చింతల్ (హెచ్ఎమ్‌టీ)
హైద్రాబాద్–500 054. ఆంధ్రప్రదేశ్
ఫోన్. నెం.9392465475

## యుద్ధ పిపాసి

ఎందుకీ ఆరాటం
ఎవరికోసం పోరాటం
అమెరికా సామ్రాజ్యవాదం
అంతులేని దాని అహంకారం
ఎవరు లేకున్న సహకారం
చేస్తానంటుంది సంహారం

నాడు
ఒక వియత్నాం
ఒక కొసామా
ఒక సూడాను
ఒక లిబియా
ఒక కంబోడియా
ఒక అల్జేరియా!

నేడు
ఒక అఫ్ఘాన్
ఒక ఇరాన్
మరొక ఇరాక్

తరతరాల నుండి ఇదే తంతు
ఒకరి తదుపరి మరొకరి వంతు
హద్దులు లేవు
సరిహద్దులు లేవు
అంతులేని దాని పిపాస
ఆరే దెన్నడు?
దాహం తీరేదెన్నడు?
పోరు వీడెదెన్నడు
శాంతి చేకూరెదెన్నడు?

## ఉన్మాదం

మతోన్మాదం
ప్రేమోన్మాదం
ఉగ్రవాదం
ప్రాంతీయవాదం
భాషోన్మాదం
రాజ్యాన్మోదం
తీవ్రవాదం
ఉన్మాదంతో
ఉక్కిరి బిక్కిరి
ఎవరు హిందు?
ఎవరు ముస్లిం?
వెయ్యిపడగలై
విచ్చుకున్నది
ఆరని మంటలు
రగులుతున్నది
మజీద్‌లోనా
మందిరంలోనా
పార్కులోన!
కారులోన!
బస్సులోన!
రైలులోన!
పగలా? రాత్రా?
సినిమా హాల్లోనా
టిఫిన్ సెంటర్ లోనా?
టి.వి. బాక్కులోన
ఆగిన వాహనములోన
నేడా? రేపా?
ఎప్పుడో? ఎక్కడో
వికట హాసం
విధ్వంస రూపం
నరరూప రాక్షసత్వం

ఐకమత్యంతో
దాని అహంకారం
అంతం జేద్దాం
అఖండ జ్యోతులమై
భరతఖండం వెలిగిద్దాం
ఉగ్రవాదం తరిమివేద్దాం
మానవమృగాలను వేటాడుదాం
మానవత్వం చాటుకుందాం
మానవుని రక్షించుకుందాం
భువిలో శాంతి వెదజల్లుదాం
శాంతిసామరస్యం,
సహజీవనం కొనసాగిద్దాం!

## ఉనికి

ఉత్తరాన ఉగ్రవాదం
దక్షిణాన హింసావాదం
తూర్పున ఏర్పాటువాదం
పశ్చిమాన మతోన్మాదం

హవాలా స్కాములు
స్వాములు, చీటింగులు
ఇవి మన జీవనదులు
అవనీతి, హింస, దోపిడి
హత్యలు, ఆత్మహత్యలు
మానభంగాలు
వాటి ఉపనదులు

టాటా, బిర్లా
భారీ ప్రాజెక్టులు
లంచాలు, కుంభకోణాలు
మంచినీటి సరస్సులు
అరెస్టులు, వారెంటులు
జైలులు, బెయిలులు
పాపప్రక్షాళన స్థలాలు!

## నామతమేది?

నవమాసాలు నిండిన
తెలుగుతల్లీ ముద్దుబిడ్డ
కెవ్వుకెవ్వున
కేరింతలు కొట్టినబిడ్డ
ఏ వాడలో పుట్టెనో?
ఏ నీడలో పెరిగెనో?
ఏ మేడలో ఆడెనో?
ఏ పూరి పాకలో ఎదిగెనో?
నామతమేదని
నాకులమేదని
నన్నడగబోకు
కటిక చీకటిలో
కానరాని నాకు
కన్నులు విప్పలేదు
అమ్మ, నాన్నల చూడనిదాని
అమ్మానని అరవని నాకు
కులమేదని కొందరు
మతమేదని మరికొందరు
నే తిన్న తిండికి కులమేది?
నే పీల్చే గాలికి గోత్రమేది?
నే తాగిన నీటికి గుణమేది?
నే తడిసిన వానకు మతమేది?
నే ఎండిన ఎండకు రంగేది?
సూర్యచంద్రాదులకు లేని కులం
పశుపక్ష్యాదులకు లేని మతం
ఈ మనుషులకేల?
మానవత్వం మరిచిపోయిన
దానవత్వం గోసనేల?

## దండం పెడ్తా బాబు!

దండం పెడ్తా బాబు!
ధర్మం చేయండీ!
దయ చూయించండీ
మనిషికి పుట్టిన మనిషిని
పశువుల్లాగ చంపకండీ!
కత్తులు, కటారులు చూపెట్టొద్దు
కసాయి వానిలా ఖతం చేయొద్దు
అమ్మా, నాన్నలు అసలే లేరు
ఆస్థులు పాస్తులు ఏమీ లేవు
ఊరూ పేరూ లేనోన్ని
పెరిగిందెక్కడో తెలియదు
రాముడని కొందరంటారు
రహీంమని కొందరంటారు
పేరులో ఏముందీ?
బుక్కెడు బువ్వా పెట్టిస్తెసరి
లేకుంటే గుక్కెడు నీళ్లతో సరి
కంటినిండ నిదురపోతా
ఇల్లు వాకిలి లేనోన్ని
మసీదులో కొన్నాళ్లు
మందిరంలో మరికొన్నాళ్లు
మతమేదని అడగబోకు
మమతాను రాగాలు
నా మతం
మానవత్వమే నా
అభిమతం

## వందనాలు

వందనాలు, వందనాలు
రైతు బిడ్డకు వందనాలు
మట్టిలో మాణిక్యాలు పండించే
మట్టి రైతుకు వందనాలు
రేయింబగళ్ళు కష్ఠించే
కష్ఠ జీవికి వందనాలు
రెక్కాడితేనే డొక్కనిండె
బక్కరైతుకు వందనాలు
హలంపట్టి పొలం దున్నే
హాలీకుడికీ వందనాలు
కరువు రక్కసిని పారదోలే
కర్షకునికీ వందనాలు
ముప్పుతిప్పలు ఎన్నిపడ్డ
అప్పుల తిప్పలు తప్పవాయె
వందనాలు వందనాలు
రైతుబిడ్డకు వందనాలు...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1512**

* * *